# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 237 | హైదరాబాద్ | బుధవారం | 11- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

- త్వరలోనే చేనేత రుణమాఫీ
- మంత్రి తుమ్మల కీలక ప్రకటన



హైదరాబాద్,డిసెంబర్ 10ప్రజాక్షేత్రం:

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ. 22 వేల కోట్ల నగదు జమ మిగతా 2లో...

## కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

- కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్

2 లో



## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,డిసెంబర్ 10 ప్రజాక్షేత్రం:

ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. మిగతా 2లో..

## మరోసారి హస్తినకు సీఎం రేవంత్‌రెడ్డి

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



హైదరాబాద్,డిసెంబర్ 10 ప్రజాక్షేత్రం:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళు తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్య క్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. మిగతా 2లో...

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



న్యూఢిల్లీ,డిసెంబర్10ప్రజాక్షేత్రం:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. ఢిల్లీ ఆటో డ్రైవర్లకు రూ. 10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్ ప్రకటించారు. మిగతా 2లో...

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే



- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు


హైదరాబాద్,డిసెంబర్ 10 ప్రజాక్షేత్రం:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మిగతా 2లో...

### సినీనటుడు మోహన్‌బాబు

## ఇంటి వద్ద ఉద్రిక్తత

- మంచు మనోజ్, విష్ణు బౌన్సర్ల వద్ద గొడవ




హైదరాబాద్, డిసెంబర్ 10ప్రజాక్షేత్రం:

మంచు కుటుంబంలో గొడవలల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జల్లిపల్లిలోని ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచు మనోజ్ బౌన్సర్లు మరో వైపు విష్ణు బౌన్సర్లు మధ్య గొడవ జరిగింది. మనోజ్‌ను విష్ణు బౌన్సర్లు బయటకు పంపించారు. మౌనికతో బౌన్సర్లు వీడియో కాల్ మాట్లాడారు. విష్ణు బయటకు వచ్చి బౌన్సర్లును బయటకు తోసేశారు. మోహన్‌బాబు ఫామ్‌హౌస్‌కు పహడి షరీఫ్ పోలీసులు చేరుకున్నారు. మంచు మనోజ్ దాడి ఫుటేజ్ మాయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మోహన్‌బాబు తనపై చేసిన ఫిర్యాదుపై మంచు మనోజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విష్ణు అనుచరులే సీసీ ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని విజయ రెడ్డి , కిరణ్ రెడ్డి తీసుకొని మిగతా 2లో..

## ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

- అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు
- టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరు
- తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్



న్యూఢిల్లీ,డిసెంబర్10ప్రజాక్షేత్రం:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా-చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన మిగతా 2లో...

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలని కోరుతున్నాం

- ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్
- ఎం ఎం పి వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ నవాబు పేట మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ



**రంగారెడ్డి డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ ను కలిసిన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతున్నట్టు ఆయన మీడియాకు తెలిపారు. హైదరాబాద్ లో మంగళవారం కమిషన్ చైర్మన్ ను కలుసుకున్నట్టు ఆయన వివరించారు. ఈ సందర్భంగా గుట్టకింద రవి కుమారు మాదిగ, చిట్టిగిద్ద క్రిష్టయ్య.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు అయ్యేవరకు ఎలాంటి నియామకాలు గాని నూతనంగా నోటిఫికేషన్లు గానీ ఇవ్వరాదని కోరారు. సరైన ఎంపీరికల్ డాటను సేకరించగలరనీ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. గత 30 సంవత్సరాల నుంచి మాదిగ సమాజం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుల మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరుగని పోరాటాన్ని చేసిన సంగతి తమరి దృష్టికి తీసుకు వస్తున్నామనీ విజ్ఞాపన పతనంలో పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ రిజర్వేషన్ల దళితులలోని అన్ని వర్గాలకు అవకాశాలు రావడం లేదు. రిజర్వేషన్లు పొందటంలో వెనుకబడిన మాదిగ,మాదిగ ఉపకులాలు తమ హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయడంలో 1996లో ఏర్పాటు చేసిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ పూర్తి వివరాలతో ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది అని రిపోర్టు ఇవ్వడం జరిగింది.అప్పుడు నాలుగు సంవత్సరాలు వర్గీకరణ జరిగింది. వర్గీకరణ అమలుతో 2000 నుండి 2004 వరకు వెనకబడిన మాదిగ- ఉపకులాలు లబ్ధి పొందడం జరిగింది. కానీ రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని 2004లో సుప్రీంకోర్టు వర్గీకరణ చట్టాన్ని రద్దు చేసింది. ఎమ్మార్పీఎస్ పోరాటంతో 2007లో కేంద్ర ప్రభుత్వ నియమించిన జస్టిస్ ఉషా మెహరా కమిషన్ వర్గీకరణ అమలు చేయాలని సిఫార్సు చేయడం జరిగింది.కానీ 17 సంవత్సరాలుగా అమలు కాలేదు 1950 నుండి 2000 వరకు 2000-2004 వరకు వర్గీకరణ అమలు కాబడిన కాలం మినహాయించి 2000 నుండి 2024 వరకు దళితులలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ,మాదిగ ఉపకులాలు విద్య,ఉద్యోగ, రాజకీయ,సంక్షేమ రంగాల్లో తీవ్రంగా నష్టపోయారు. ఆగస్టు -1- 2024 రోజున ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ డిమాండ్ న్యాయబద్ధమైనదని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ఆయా రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా గౌరవ శ్రీ జస్టిస్ చంద్రచూడు ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు 7 గూరితో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును స్వాగతిస్తూ వెనువెంటనే దేశంలో అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. సరైన ఎంపిరికల్ డాటను సేకరించి ఆలస్యం చేయకుండా వెంటనే వర్గీకరణ అమలు చేయవలసిందిగా కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాట దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలయ్యే వరకు ఎలాంటి నియామకాలు గాని, కొత్త నోటిఫికేషన్లు గానీ ఇవ్వరాదని విజ్ఞప్తి చేస్తున్నాము. తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి రిజర్వేషన్ల ఫలాలు అందరికీ న్యాయబద్ధంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ నుండి కోరుతున్నాము..

## మరోసారి హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి

మెదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

మెదటిపేజీ తరువాయి

కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని%'%ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

మెదటిపేజీ తరువాయి

చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## టంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

మెదటిపేజీ తరువాయి

జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని.. ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై స్పందించిన జిన్‌పింగ్.. ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని.. ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ చైనా మాత్రం ఈ విషయాన్ని స్పష్టం చేయలేదు.అమెరికా ఎన్నికల ప్రచారంలోనే.. తాను అధికారంలోకి వస్తే చైనా ఎగుమతులపై 60 శాతం పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఫెంటానిల్‌ను అరికట్టడంలో చైనా విఫలమైతే అదనంగా మరో 10 శాతం ట్యాక్స్‌లు వేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో చైనా కూడా గట్టిగానే స్పందిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ ఎన్విడియాపై దర్యాప్తు చేయనున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది. చైనా చిప్ తయారీ రంగంపై అమెరికా విధించిన ఆంక్షలకు ప్రతీకారంగానే చైనా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

## వామ్మో..వసతి భోజనం..!

- వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థినిలు
- 15 మంది అమ్మాయిలు ఆసుపత్రి పాలు
- తాండూరు ట్రైబల్ గర్ల్స్ హాస్టల్లో ఘటన



**వికారాబాద్జిల్లా ,ప్రతినిధిడిసెంబర్ 10( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా తాండూరులోని వసతి గృహంలో భోజనం వికటించి విద్యార్థినిలు ఆసుపత్రి పాలయ్యారు. ఈ సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని సాయిపూర్‌లో ట్రైబల్ గర్ల్స్ హాస్టల్ (గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల) కొనసాగుతోంది. గత కొన్ని రో జులుగా హాస్టల్లో భోజనంలో నాణ్యత లోపించిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అన్నంలో పురుగులతో పాటు మొత్తగా వండుతున్నారని, చారు నీళ్లలా ఉంటుందని విద్యార్థినిలు తెలిపారు.తాజాగా సోమవారం రాత్రి కూడా వండిన భోజనం తినలేకపోయామని వాపోయారు. భోజనం తిన్న విద్యార్థులు వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో హాస్టల్ టీచర్ మంగళవారం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 15 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారు. వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన తాండూరులో కలకలం రేపింది. మరోవైపు విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు ఫుడ్ పాయిజన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కలిసిన భీమ్‌భరత్

**చేవెళ్ల డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా, ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతంగా జరిగినందుకు గాను మంత్రికి భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

**న్యూఢిల్లీ,డిసెంబర్10ప్రజాక్షేత్రం:**

కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

మెదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

మెదటిపేజీ తరువాయి

దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## సినీనటుడు మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత

మెదటిపేజీ తరువాయి

వెళ్లిపోయారని ఆరోపించారు. తాను ఆస్తుల కోసం ఎప్పుడూ ప్రాకులాడ లేదని..ఆస్తుల కోసం ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తనతో పాటు భార్య మౌనికపై అసత్య ఆరోపణ చేస్తున్నారని ఫిర్యాదు చేశానన్నారు. కుటుంబ వ్యవహారాల్లో తనకు రక్షణగా నిలబడాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరానన్నారు. కుటుంబ ఆస్తుల కోసం తాను ఎప్పుడూ ఆశ పడలేదని, కుటుంబ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతిసారి ప్రయత్నం చేశానని చెప్పారు. ఈ వివాదాల్లో తన కూతుర్ని తీసుకు రావడం చాలా బాధాకరమని అన్నారు. గత కొన్నాళ్లగా ఆ ఇంటి నుంచి తన కుటుంబంతో దూరంగానే ఉంటున్నామని, తన ముందే తన కుటుంబ సభ్యుల్ని ఉద్యోగులను తీవ్రంగా తిట్టారని, ఇంటిలో ఉండాల్సిన సిసి ఫుటేజీ కెమెరాలు మాయమయ్యాయని, అన్న విష్ణు దుబాయ్‌కు ఎందుకు వెళ్ళాడో అందరికీ తెలుసునని అన్నారు. విష్ణు అనుచరులే సిసి ఫుటేజ్ మొత్తాన్ని మాయం చేశారని, ఇంటిలో ఉన్న సీసీ కెమెరాలు అన్నిటిని విజయరెడ్డి , కిరణ్ రెడ్డి తీసుకొని వెళ్ళిపోయారని మంచు మనోజ్ ఆరోపించారు. తాను ఆస్తుల కోసం ఎప్పుడూ ప్రాకులాడ లేదని..ఆస్తుల కోసం ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తాను, తన భార్య సొంత కాళ్ళ మీద నిలబడి సంపాదించుకుంటున్నామని చెప్పారు. విద్యాసంస్థల్లో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయని, విద్యాసంస్థలోని బాధితులకు తాను అండగా ఉన్నానని.. బాధితుల పక్షాన నిలబడినందుకు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మనోజ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

- శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి



**శంకర్ పల్లి డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకంతో పాటు పంచామృత అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా తెలుగు తల్లి విగ్రహం మార్పు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చడం అభివృద్ధికి సూచిక కాదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూర?త్వమని సర్కార్ పై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థలంలో కాంగ్రెస్ పార్టీ సంబంధించిన విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు రాజు నాయక్, ఉపేందర్ రెడ్డి, లింగం ముదిరాజ్, విజయ్, భాస్కర్, లక్ష్మీనరసింహారెడ్డి, యాదగిరి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, ఫహీం, శ్రీనివాస్, వీరేష్, జైపాల్, శేఖర్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పేదల, దీనుల సేవలో దక్షిణ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల!



**విశాఖ పట్నం, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):**

విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని పేదలు, దీనుల సేవలో దక్షిణ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు ముందున్నారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో మృతి చెందిన అల్లిపురం నెరేళ్ల కోనేరు ప్రాంతానికి చెందిన అలబోయిన రామచంద్రరావుకుటుంబానికి నేడు ఆయన ఆర్థిక సహాయాన్ని అందచేసి తన పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి మృతి చెందడం విచారకర మన్నారు. అతని మృతికి సంతాపం తెలియ జేస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసారు. దక్షిణ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ ముందుంటా నన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఎవరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తనను నేరుగా కలవొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్, కొట్నాల రమేష్, వై.ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణం యువతకు సేవాదళ్ అవార్డు



**విశాఖపట్నం, డిసెంబర్ 9(ప్రజాక్షేత్రం):**

గత ఐదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, పేదలకు నిత్యవసర సరుకులు అందించడం వంటి కార్యక్రమాలతో నిత్యం పలు సేవా కార్యక్రమాలతో ఉండే శిష్టకరణం యువత వెల్ఫేర్ సొసైటీ యొక్క కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్ డిజిటల్ శిష్టకరణం లేఖ మరియు శిష్టకరణం ఐక్యవేదిక సంయుక్తంగా 2024 -25 సంవత్సరానికి గాను శిష్టకరణం యువతకు సేవాదల అవార్డు ప్రకటించింది ఈ అవార్డును శిష్టకరణం యువత రాష్ట్ర అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్, హైదరాబాదులో అందుకున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాదులోని యూసఫ్ గూడా వద్ద ఉన్న ఎం ఎస్ ఎం ఈ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మానాపురం సురేష్ కుమార్ సేవలకు గుర్తిస్తూ శిష్టకరణం జాతీయ అధ్యక్షులు డివి కృష్ణారావు మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా చేతుల మీదుగా మానాపురం సురేష్ కు అందజేశారు. విజయవాడలోని వరద బాధితులు కొరకు ఆయన చేసిన కృషి సేవా తత్పరత అభినందించ దగ్గవని అక్కు మహంతి రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో లేఖ ప్రధాన సంపాదకులు జేవి చంద్రబాబు కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షులు బిజెపి యువమోర్చా ప్రధాన కార్యదర్శి బి ఎస్ కే పట్నాయక్ మరియు ఇతరులు పాల్గొన్నారు. యువత అధ్యక్షులు మానాపురం సురేష్ మాట్లాడుతూ తన ఐదు సంవత్సరాలుగా చేస్తున్న సేవకు గుర్తింపు లభించినందుకు ఆనందంగా ఉంది అన్నారు. లేఖ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు.


## పోరాటయోధుడు పండుగ సాయన్న..

- భూస్వాములకు రజాకర్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మరువలేనిది..
- ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం...
- నీలం మధు ముదిరాజ్...
- చిట్కుల్లో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి..




**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం)**

నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.పండగ సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని మత్స్యభవనంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూఈ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు.ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహానీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు.అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.



# 5వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయండి

- 11 వ తేదీ ఉదయం 7 గంటలకు విశాఖ తీరంలో రామకృష్ణ బీచ్‌లో వాక్‌లో పాల్గొనండి.
- డిసెంబర్ 12వ తేది నుండి15వ తేది వరకు ఆర్గానిక్ మేళా
- 50 మంది రైతులు, ఆదివాసీలు స్టార్స్ ఏర్పాటు చేస్తారు.
- పి వి మాధవ్, శాసనమండలి మాజి సభ్యులు




**విశాఖపట్నం, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):**


5 వ విశాఖ ఆర్గానిక్ మేళాను జయప్రదం చేయమని శాసనమండలి మాజి సభ్యులు పి వి మాధవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం మద్దిలపాలెంలో ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేళాను దృష్టి లోనికి తీసుకొని 11 వ తేదీ ఉదయం 7 గంటలకు విశాఖ తీరంలో రామకృష్ణ బీచ్ లో వాక్ నిర్వహిస్తున్నామని నగరవాసులు అందురూ పాల్గొనాలని కోరారు. 5వ ఆర్గానిక్ మేళా డిసెంబర్ 12 వ తేది నుండి 15 వ తేది వరకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ లో జరుగుతుంది అని అన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం నేతృత్వంలో జరిగే ఈ ఆర్గానిక్ మేళా ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన కోరారు. 50 మంది రైతులు, ఆదివాసీలు స్టాల్స్ ఏర్పాటు చేస్తారన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి ఎల్ ఎన్ రాజు మాట్లాడుతూ 5 వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మేళా ను విజయవంతం చేయాలని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యకరం అన్నారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారక మందులు వినియోగించి పండించే పంటలు అనారోగ్యం కలిగిస్తాయని, పర్యావరణానికి నష్టం కలుగుతుందని వివరించారు.గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఈ మేళాలో 12 వ తేదీన ఉదయం 10 గంటలకు రైతుల సమ్మేళనం, 13 వ తేదీన మీ ఆరోగ్యం మీ చేతిలో, 14 వ తేదీ ఫుడ్ ప్రాసెసింగ్, 15 వ తేదీ మిద్దె తోటలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమార్ స్వామి, పాలెం నేచురల్స్ అశోక్, సత్వా నేచురల్స్ మధుసూదన్ రెడ్డి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజు, రిషి, ఎం ఎస్ ఎన్ రాజు, మిద్దె తోటల రైతులు మళ్ళ సరిత, అరవల అరుణ, ఐశ్వర్య, వాలంటీర్స్ రవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శి

# గ్రామపంచాయతీ నిధులను గోల్మాల్ చేస్తున్నాడని బిజెపి నాయకుల ప్రెస్ మీట్

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మండలంలోని దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో నిధులు గోల్మాల్ అయ్యాయని బిజెపి సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్ల మహేష్ అన్నారు. దౌల్తాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి పల్లె బాలరాజు చేస్తున్న అవినీతిపై వివరాలను వెల్ల



| | | | | |
|---|---|---|---|---|
| 06-04-2023 | XVFC/2023-24/P2 | ₹ 60,000 | KONYALA ROHIT | REPAIRS PIPELINE AND SUBMERSIBLE PUMP |
| 28-04-2023 | XVFC/2023-24/P9 | ₹ 3,56,765 | KONYALA ROHIT | CONSTRUCTION OF UG CHAKALI JOGAIAH TO KISTAIAH HOUSE |
| 26-06-2023 | XVFC/2023-24/P15 | ₹ 50,000 | KONYALA ROHIT | PURCHASE OF SANITATION METIRIAL |
| 22-08-2023 | XVFC/2023-24/P18 | ₹ 54,000 | KONYALA ROHIT | PURCHASE STREET LIGHTS AND MAINTANENCE CHARGES |
| 11-09-2023 | XVFC/2023-24/P25 | ₹ 84,100 | KONYALA ROHIT | PURCHASE OF BLEACHING POWDER |
| 11-09-2023 | XVFC/2023-24/P26 | ₹ 60,000 | KONYALA ROHIT | PURCHASE AVENUE PLANTS |
| 06-10-2023 | XVFC/2023-24/P35 | ₹ 65,000 | KONYALA ROHIT | PUR MPW DRESSES 2 SETS |
| 06-10-2023 | XVFC/2023-24/P36 | ₹ 40,000 | KONYALA ROHIT | AUTO BODIES AND TRACTOR REPAIR |
| 28-11-2023 | XVFC/2023-24/P38 | ₹ 75,000 | KONYALA ROHIT | TRACTOR DESIEL CHARGES |
| 13-12-2023 | XVFC/2023-24/P44 | ₹ 1,10,000 | KONYALA ROHIT | ELECTION EXPENCES,GP SANITATION,SCHOOL MAINTENESE, PURCHASING OF STREET LIGHTS |
| 18-01-2024 | XVFC/2023-24/P49 | ₹ 27,500 | KONYALA ROHIT | TRACTOR SERVICING REPAIR, OTHER OFFICE EXPENDITURE |
| 31-01-2024 | XVFC/2023-24/P51 | ₹ 1,36,394 | KONYALA ROHIT | REPAIRS OF LED STREET LIGHT |
| | TOTAL | ₹ 11,18,759 | | |

| Voucher date | Voucher No | Amount | To Whom Paid | PARTICULARS |
|---|---|---|---|---|
| 12-04-2023 | XVFC/2023-24/P4 | ₹ 5,400 | KUMMARI BALAMANI | TRANSFORMER SHIFTING CHARGES |
| 27-04-2023 | XVFC/2023-24/P8 | ₹ 27,550 | KUMMARI BALAMANI | MAINTANANCE OFFICE AND OTHER |
| 28-04-2023 | XVFC/2023-24/P10 | ₹ 20,000 | KUMMARI BALAMANI | OTHER OFFICE EXPENSES |
| 26-06-2023 | XVFC/2023-24/P14 | ₹ 25,000 | KUMMARI BALAMANI | EXPENDITURE FOR DASHABDI UTSAVALU AND JCB CHARGES |
| 19-08-2023 | XVFC/2023-24/P16 | ₹ 19,000 | KUMMARI BALAMANI | SPECIAL SANITATION DRIVE |
| 19-08-2023 | XVFC/2023-24/P17 | ₹ 8,000 | KUMMARI BALAMANI | SPECIAL SANITATION DRIVE |
| 22-08-2023 | XVFC/2023-24/P19 | ₹ 44,850 | KUMMARI BALAMANI | SBM WALL PAINTS,COURT CASE FEE, JCB EXPENDITURE AND OTHERS |
| 11-09-2023 | XVFC/2023-24/P28 | ₹ 40,000 | KUMMARI BALAMANI | AUTO SERVICE CHARGES |
| 13-09-2023 | XVFC/2023-24/P29 | ₹ 36,500 | KUMMARI BALAMANI | COMPUTER OPERATER SALARY AND SBM WALL PAINTING |
| 19-09-2023 | XVFC/2023-24/P33 | ₹ 32,500 | KUMMARI BALAMANI | PUR MPW UNIFORMS AND SANOTATION KIT |
| 06-10-2023 | XVFC/2023-24/P37 | ₹ 40,000 | KUMMARI BALAMANI | VINAYAKA CHAVITI LIGHTING ARRANGEMENTS |
| 18-01-2024 | XVFC/2023-24/P48 | ₹ 82,500 | KUMMARI BALAMANI | TRACTOR DESILE BILL 2 MONTHS, PRAJAPALANA EXPENDITURE |
| 31-01-2024 | XVFC/2023-24/P52 | ₹ 20,000 | KUMMARI BALAMANI | TRACTOR FUEL CHARGES |
| 14-03-2024 | XVFC/2023-24/P53 | ₹ 90,000 | KUMMARI BALAMANI | MAINTANANCE OF AUTO GEAR BOX, TRACTOR |
| | TOTAL | ₹ 4,91,300 | | |

| Voucher date | Voucher No | Amount | To Whom Paid | PARTICULARS |
|---|---|---|---|---|
| 06-04-2023 | XVFC/2023-24/P1 | ₹ 59,643 | SRI LAXMI | SUBMERSABLE PUMPSET PURCHASE |
| 27-04-2023 | XVFC/2023-24/P7 | ₹ 56,400 | SRI LAXMI | PURCHASE OF SINGLE PHASE STRATERS |
| 19-05-2023 | XVFC/2023-24/P11 | ₹ 30,100 | SRI LAXMI | CM CUP EXPENDITURE |
| 26-06-2023 | XVFC/2023-24/P13 | ₹ 35,000 | SRI LAXMI | MAINTANANCE CCTV IN GP AND SANITATION OF LABOUR CHARGES AND DSR ALLOWENCE |
| 22-08-2023 | XVFC/2023-24/P20 | ₹ 35,000 | SRI LAXMI | PURCHASE FOGGING OIL REPAIR AND SANITATION CHARGES |
| 11-09-2023 | XVFC/2023-24/P27 | ₹ 42,350 | SRI LAXMI | PURCHASE GADDI MANDU AND SANITATION METERIAL |



డించారు. గ్రామపంచాయతీ పరిధిలో గ్రామకంఠం ఓనర్ షిప్ సర్టిఫికెట్, ఎవరైనా గ్రామస్తులు అర్జి పెట్టుకుంటే వారి వద్ద రకరకాల సాకులతో వేలకు వేలు గుంజుతున్నాడని అన్నారు. ఇదే కాకుండా గణపతి నిమజ్జనం పేరుతో లైటింగ్, శానిటైజిం గ్, సీసీ కెమెరాల కోసం, ఖర్చు పెట్టామని నిధులు డ్రా చేశా రని తెలిపారు. ఆ పనులు గ్రామానికి చెందిన యువకులు ఫ్రీగా చేశారని, డబ్బులు ఖర్చు పెట్టామని తెల పడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. గతంలో లక్షలకు లక్షలు ప్రైవేటు వ్యక్తుల పేరు పైన డ్రా చేయడం ఏమిటని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీకి, సర్పంచికి, ఉమ్మడి అకౌంటు ఉండగా అమౌంట్ ఎల వేరే వ్యక్తుల పేరుపైన డ్రా చేస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో రెండు సంవత్సరాలు పనిచేసిన గ్రామ కార్యదర్శి మళ్లీ ఇదే గ్రామపంచాయతీకి ట్రాన్స్ఫర్ చేయించుకున్నా రని, గ్రామ పంచాయతీలో పనిచేసే కాంట్రాక్ట్ లేబర్‌ల పేరు పైన లక్షల లక్షలు డ్రా చేయడం ఏంటిఇది గ్రామపంచాయతా ప్రైవేట్ సంస్థనా? అసలే గ్రామ పంచాయతీలో పని చేయని వ్యక్తుల పేర్ల పైన లక్షలకు లక్షలు విత్ డ్రా చేశారు. ఎవరా కుమ్మరి బాలమని, ఎవరు ఈ శ్రీలక్ష్మి దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఈ దోపిడీ వ్యవహారాన్ని అన్ని ఆధారాలతో బయటపెట్టిన బిజెపి నాయకులు అయితే చాటుమాటుగా జరుగుతున్న ఈ అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో

# పాల్గొన్న మంత్రులు , ఎమ్మెల్యేలు , అధికారులు

**డిసెంబర్ 10 నంద్యాల ప్రజాక్షేత్రం న్యూస్**

నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ హాల్లో జరిగిన నంద్యాల జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం మరియు నీటిపారుదల సలహా మండలి సమావేశమునకు హాజరైన నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు , జిల్లా మంత్రులు







ఎన్ఎండి ఫరూక్ గారు , బీసీ జనార్దన్ రెడ్డి గారు , జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు , ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ గారు , కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గారు , బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు , గౌరు చరిత రెడ్డి గారు , జయ సూర్య గారు , ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారు , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు



**భద్రాచలం, డిసెంబర్ 09(ప్రజాక్షేత్రం):-**

భద్రాచలంలో మూడు దశాబ్దాలుగా ప్రతి ఏట అత్యంత ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్న 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్‌లు తెలిపారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేయడం జరిగిందిటోర్నమెంట్లో విజేతకు రూ.50,000 వేలు, ట్రోఫి, రన్నర్స్‌కు రూ.30,000 వేలు,ట్రోఫీ వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్‌తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 20వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్,ఎస్ కే సలీం,అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించగలరని వెల్లడించారు గత 30 ఏళ్లుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈసారి నిర్వహించే ఈ టోర్నమెంట్ కూడా ఎప్పటిలాగే అందరూ తమ అమూల్యమైన సలహాలు, సహకారం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

### మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవత్వం చాటుకున్న

## ఉరుకూటి చైతన్య హ్యూమన్ రైట్స్( జోనల్ ప్రెసిడెంట్ , %NHRPF )

**విశాఖపట్నం, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):**







మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా, మనిషి కి అత్యంత ముఖ్యమైన రక్తాన్ని దానం చేసి తన ఈ అడుగు తో ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలవాలి అని ఆశతో %NHRPF CEO T.S%. రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో వందే భారత్ బ్లడ్ బ్యాంక్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళి , స్టేట్ జనరల్ సెక్రెటరీ కర్రీ మాధవి లత అడ్వకేట్, జోనల్ సభ్యులు రవి , మురళీ, కనకరాజు, ఏఎన్ఆర్ , గోవర్ధన్ , గోపి , తదితరులు పాల్గొన్నారు.

## స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం




**ప్రత్తిపాడు డిసెంబర్ 10 ప్రజాక్షేత్రం ప్రతినిది**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం విజ్ఞాన్ జ్యోతి కాలేజ్ నందు మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మరియు ప్రతి ఒక్కరూ వారి హక్కులను కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో మానవ హక్కుల దినోత్సవం స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ పై అవగాహన మరియు మానవ హక్కుల దినోత్సవ ప్రతిజ్ఞను 100 మంది విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా సమాజంలో అందరికీ అవగాహన కలిగించేలా మానవహారం నిర్వహించి అక్కడ ఉన్నవారితో మానవ హక్కుల కోసం తెలియజేశారు.ఈ సందర్భంగా పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ స్పార్క్ ఫౌండేషన్ బృందం రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలలో మరియు యూనివర్సిటీల్లో మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తుందని, ఐక్యరాజ్యసమితి ఆమోదించిన డిసెంబరు 10న ఏటా మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్ ఆదిత్య,విజ్ఞాన జ్యోతి కాలేజ్ కరస్పాండెంట్ వెంకట రమణ,నాగేశ్వరరావు అధ్యాపకులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి బహుజనుల అమ్మ

- తెలంగాణ తల్లి మాది కాంగ్రెస్ తల్లి మీది నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- ఉద్యమకారులపైకి తుపాకి గురిపెట్టిన వారా? తెలంగాణ గురించి మాట్లాడేది
- తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన నాయకులా?
- తెలంగాణ బహుజనుల గురించి ఉపన్యాసాలు ఇచ్చేది 1969 నుంచి 2014 వరకు వేల మందిని అమరులను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ కాదా?
- జై తెలంగాణ అనేందుకు ఇష్టపడని వారు సైతం తెలంగాణ తల్లి గురించి మాట్లాడుతున్నారు
- నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరును ప్రజలు గమనిస్తున్నారు
- మునుపు ఉన్న తెలంగాణ తల్లినే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- కాసాల 12 వార్డులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం)**

తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల పైకి తుపాకులను గురిపెట్టిన నాయకులు నేడు తెలంగాణ ప్రజల అస్తిత్వం, తెలంగాణ బహుజనుల గురించి మాట్లాడడం వారికే చెల్లిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కాసాల 12వ వార్డు లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ సమయంలో తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుడు మాజీ రాష్ట్ర వికలాంగుల అధ్యక్షుడు పొట్టి జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా, సీమాంధ్ర నాయకులతో చేతులు కలిపి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగారిచేందుకు ప్రయత్నించిన నాయకులు నేడు తెలంగాణ సంస్కృతి గురించి, ఉద్యమకారుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహాని చూస్తే ఎవరికైనా ఏ భావన వస్తుందో అందరికీ తెలుసని, అభయాస్తమంటే ఏ పార్టీ గుర్తుతో మనము చర్చించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. నాడు మాజీ సీఎం కెసిఆర్ ఎంతోమంది మేధావులు, కళాకారులు, రచయితలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారుల అభిప్రాయాలను, క్షుణ్ణంగా చర్చలు జరిపి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సంపద వంటి అంశాలు ప్రపంచానికి తెలిసే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఆవిష్కరిస్తే, నాయకులు తమ వ్యక్తిగత ప్రచారాల కోసం, తెలంగాణ ప్రజలకు ఇష్టం లేకున్నా, నియంత పోకడలను అవలంబిస్తూ, తెలంగాణ ప్రజలు బాధపడుతున్న, ప్రజలకు ఇష్టం లేకున్నా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పేద మహిళగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో కవులు కళాకారులు మేధావులు కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు ఆడబిడ్డల చిన్నంగా బతుకమ్మను గద్వాల పోచంపల్లి నేతన్న చీరను కరీంనగర్ వెండి మెట్టలను మెట్ట పంటలతో చూడగానే దండం పెట్టే విధంగా ఉండే తెలంగాణ తల్లిని తయారు చేశారు కానీ ఆ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది ప్రపంచంలో ఆలిని మార్చిన దుర్మార్గులు ఉండవచ్చు కానీ తల్లిని మార్చిన వ్యక్తులు ఉన్నారా రేవంత్ రెడ్డి పెట్టింది తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదు కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని అని కాంగ్రెస్ పార్టీ మూరు?లకు తెలంగాణ చరిత్ర తెలియదని ఫైర్ అయ్యారు.మాజీ సీఎం కేసీఆర్ దీక్షతో అప్పటి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేస్తే, సీమాంధ్రులు, తెలంగాణ ద్రోహులు కుమ్మక్కై ఆ ప్రకటన వెనుకకు తీసుకునే విధంగా కుట్ర చేసింది నిజం కాదని ప్రశ్నించారు. డిసెంబర్ 9న ప్రకటన చేసిన అప్పటి ప్రభుత్వం ఆరోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చినట్లా? అని విమర్శించారు. డిసెంబర్ 9న రాష్ట్ర%శీ% ఆవిర్భవించినట్లు హడావుడి చేస్తూ ఇదే రోజున సంబరాలు చేసుకోవాలని పాలకులు పిలుపునివ్వడం దేనికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలంగాణ ప్రజల గమనిస్తున్నారని, ఈ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లిని ఇక్కడి ప్రజలు కోరుకుంటలేరనే విషయాన్ని కాంగ్రెస్ సర్కారు గుర్తించాలని సూచించారు. మునుపటి తెలంగాణ తల్లిని ప్రజలు ఆరాధిస్తూ పూజలు చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిక్య తండా పాఠశాలకు జ్ఞానంతో ఆనందం వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ



**నర్సాపూర్ నియోజవర్గం డిసెంబర్, 10 (ప్రజాక్షేత్రం)**

జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం బిక్యా తండ ప్రాథమిక పాఠశాల పిల్లలకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ చేతుల మీదుగా నోట్ బుక్స్, పలకలు, జ్ఞానంతో ఆనందం వర్క్ బుక్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్ అందజేశారు . ఈ సందర్భ ంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కుడిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు, అలాగే ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరుపున మరియు పాఠశాల తరుపున హెచ్ యం ఉదయశ్రీ జీ.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు కుడిపూడి శ్రీనివాస్ పాఠశాల హెచ్ యం ఉదయశ్రీ , వాలంటీర్ పోచాలు పాల్గోన్నారు .

## ఏపీకి త్వరలో కొత్త డీజీపీ




**డిసెంబర్ 10 నంద్యాల ప్రజాక్షేత్రం న్యూస్**

కొత్త ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమల రావు ఏడాది చివరిలో రిటైర్ కానున్నారు. ఆయన పదవికాలం పొడిగించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకూ చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించేవారు కానీ డీజీపీ పదవి కాలాన్ని పొడిగించిన సందర్భాలు లేవు. ద్వారకా తిరుమలరావు పదవి కాలం పొడిగింపునకు చంద్రబాబు ప్రయత్నం చేస్తారా మరొకరికి చాన్సిస్తారా అన్నది త్వరలో తెలియనుంది. ఇప్పటికే ఆయన రిటైర్మెంట్ డేట్ పై సీఎఫ్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఉన్న ఐపీఎస్ అధికారుల్లో అత్యంత సీనియర్ ద్వారకా తిరుమలరావు, ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా తప్పించింది.నిజానికి ఆయన సీనియార్టీలో టాప్ టెన్ లో లేరు.కానీ జగన్ రెడ్డి మనోజ్ అనుకుని ఆయనకు అందలం ఎక్కించారు. ఎన్నికల సమయంలో ఈసీ ఆయనను తప్పించి సీనియర్టీలో మొదటిస్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావును కూడా కాదని హరీష్ కుమార్ గుప్తాకు చాన్సిచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొన్నాళ్లు గుప్తానే డీజీపీగానే ఉన్నారు కానీ తర్వాత ద్వారకా తిరుమలరావుకు చాన్సిచ్చారు.చంద్రబాబు డీజీపీ విషయంలో నిబంధనల ప్రకారం వెళ్తారు. సీనియార్టీకి గౌరవం ఇస్తారు. అదేసమయంలో సమర్థత చూస్తారు. సీనియార్టీ ఉన్నా.. అంచనాలకు అనుగుణంగా పని చేస్తారని అనుకోకపోతే పదవి ఇవ్వరు. ద్వారకా తిరుమలరావు తర్వాత మళ్లీ హరీష్ గుప్తాకే చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎవరు డీజీపీగా ఉన్నా.. వైసీపీ హయాంలో సవాంగ్, రాజేంద్రనాథ్ రెడ్డి తరహాలో విచ్చలవిడిగా వ్యవహరించే అవకాశం మాత్రం ఉండదని గుర్తు చేస్తున్నారు.

## ప్రజా వీరుడు పండుగ సాయన్న వర్ధంతి

**ఉమ్మడి మహబూబ్నగర్ డిసెంబర్ 10 ( ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో నీ ముదిరాజ్ సభ్యులందరూ పండుగ సాయన్న వర్ధంతి జరుపుకోవడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు .




# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .

**భద్రాచలం,డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం ):-**

ముక్కోటి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు.ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.భద్రాచలం కరకట్ట వద్ద




మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు.తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో పర్యాటకరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలోజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ కుమారుడి ఆశయానికి అండగా మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"

## - ఎస్.ఎస్.బి ట్రైనింగ్ కోసం రూ. 15000 ఆర్థిక సాయం..

**విశాఖ, దక్షిణం, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):**

జవాన్ కుమారుడి మంచి ఆశయానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ బాసటగా నిలిచారు. ఆశీలమెట్ట లో గల వైసిపి కార్యాలయంలో మంగళవారం ఉదయం వాల్తేరు కాగితాల వారి వీధి కి కొండపు శ్రీనివాస్ (ఆర్మీ) లేట్.. కొండపు అనురాధ దంపతుల కుమారుడు కొండపు అవినాష్ ఎస్ ఎస్ బి ట్రైనింగ్ కోసం రూ. 15,000 నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, దేశ రక్షణ లో టెర్రరిస్టులు



చేతిలో వరుసగా ఐదు బుల్లెట్లు తగిలి అసువులు బారిన కొండపు శ్రీనివాసరావు కుమారుడు అవి నాష్ తండ్రి ఆశయాన్ని నెరవేరుస్తూ(ఎన్.డి. ఏ) నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షల్లో అర్హత సాధించాడన్నారు.


దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన తండ్రి అడుగుజాడల్లో కొడుకు కూడా దేశ రక్షణ రంగంలో చేరుదామన్న ఆశయానికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. బెంగళూరులో సర్వీస్ సెలెక్షన్ బోర్డు ( ఎస్.ఎస్.బి) శిక్షణకు అవసరమైన ఫీజును అందజేసినట్లు వెల్లడించారు. పట్టుదల కృషితో కోరుకున్న లక్ష్యాన్ని సాధిస్తున్న అవినాష్ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని నేటి యువతమంచి లక్ష్యం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. దేశ రక్షణలో ఆర్మీ, నేవి జవాన్లు అందిస్తున్న సేవలు అమూల్యం అని కొనియాడారు. జవాన్లు కుటుంబాలకు అందరూ చేయూత ఇవ్వాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవాలి అని ఆయన సూచించారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

- తెలంగాణ తల్లి విగ్రహ మార్పును నిరసిస్తూ నాంపల్లి మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు








**నాంపల్లి డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం)**

తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపేసే కుట్రలో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ మార్పు అని నాంపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పు ను నిరసిస్తూ నాంపల్లి అంగడిబజార్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి కి వక్రభాష్యం చెబుతున్నారని, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తామని చెప్పి ఇప్పుడు లోగోలు, విగ్రహాలు మారుస్తూ మార్పంటే ఇదేనని తలపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎవరికి ఒరిగింది ఏమి లేదని, భూసేకరణ పేరుతో పేదల భూములు లాక్కుంటున్నారని, హైడ్రా పేరుతో పేదల ఇళ్ళు కూల్చివేసి వారిని రోడ్డున పడవేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కడారి శ్రీశైలం యాదవ్, పోగుల వెంకట్ రెడ్డి, నక్క చంద్రశేఖర్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బెల్లి సత్తయ్య, పచ్చిపాల రాంజనేయులు,నాయిని శేఖర్ రెడ్డి, సర్ధార్, సలీం, బుషిపాక నాగేష్, గోవర్ధన్, పచ్చిపాల ఆంజనేయులు, చింతపల్లి శ్రీను, గంజి సంజీవ, కర్నె యాదయ్య, పూల చక్రదర్ , వీరమళ్ళ బిక్షం, లింగస్వామి, ఒంటెద్దు సత్తిరెడ్డి, నాంపల్లి నాగరాజు, భాషానాయక్, మెగావత్ హనుమంతు, ఇర్గి వెంకటయ్య, దుబ్బ జనార్ధన్, అన్నెపాక ఈదయ్య, వట్టికోటి నగేష్, యాదగిరి రెడ్డి, బైరపాక ఎల్లయ్య, రేవల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం మార్పుకి నిరసన







**చండూర్ డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం)**

నేడే చండూర్ మున్సిపాలిటీ కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో తెలంగాణ తల్లీ విగ్రహ మార్పు కి నిరసనగా మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చండూర్ చౌరస్తా లోని పాత తెలంగాణ తల్లీ విగ్రహనికి పాలాభిషేకం చేసిన చండూర్ బిఆర్ఎస్ మండల%డ% టౌన్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమం చండూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న గారు, పాల్గొని వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర లో ఇది ఒక్క దుర్మాగపూ చెర్య ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు విగ్రహలు మార్చడం పైన పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ప్రజా సమస్యలపై, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, తెలంగాణ తల్లిని కిరీటం, మరియు చేతిలో బతుకమ్మ లేకుండా చేసి, తెలంగాణలో ఎంతో సాంప్రదాయంగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ ఆనవాలనే లేకుండా చేసి మహిళల ఆగౌరవ పరచడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది, మరియు ఇప్పుడు ప్రతిష్టించిన విగ్రహం ఉత్త చేతులు చూపిస్తూ వాలా అస్తం పార్టీ గుర్తు చూపిస్తూ వచ్చేలా పెట్టు కొని సంబురపడుతున్నారు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర విడి రైతులకి పూర్తిగా 2 లక్షల రుణమాఫీ, రైతుబందు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మరియు 6 గ్యారంటీలను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్ గారు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న గారు, ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్ గారు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్ గారు, మాజీ మండల అధ్యక్షులు పెద్దబోయిన వెంకన్న గారు, జిల్లా నాయకులు శిరంశెట్టి శ్రీధర్ బాబు గారు, తెలుకుంట్ల జానయ్య గారు, తెలుకుంట్ల చంద్రశేఖర్ గారు, గండూరి నగేష్ గారు, ఇరిగి రామన్న గారు, భూతరాజు వెంకన్న గారు, మహిళ మండల నాయకురాలు పెండ్యాల గీత గారు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులని ఖండిస్తున్నాము

- ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.18000 నిర్ణయించాలి సిఐటియు



**నాంపల్లి డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం)**

ఈరోజు నాంపల్లి మండలం నుండి చలో హైదరాబాద్ ఆశా వర్కర్ల కార్యక్రమానికి వెళుతున్న సిఐటియు, ఆశ వర్కర్లని అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేకుండా ఇచ్చిన హామీలను అడగటానికి వెళ్తుంటే అక్రమ అరెస్టులు బాధాకరమని అన్నారు ఎక్కడికక్కడ పోలీసులతో అరెస్టు చేయించి ఉద్యమాన్ని నీరు కార్చే విధంగా చేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి అని పిఎఫ్, ఈఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాంపల్లి పోలీస్ స్టేషన్ లో నాంపల్లి చంద్రమౌళి, మాట్లాడుతూ గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న జూలై 30న ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని. ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని అన్నారు.ఆశాలకు 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని.గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల సిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి.జిల్లా అధికారులు ఆశాలతో స్ఫూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్రూం ఏర్పాటు చేయాలని అన్నారు అరెస్ట్ అయిన వారిలో పల్లేటి కౌసల్య, ఉన్నారు

# భూ సమస్యలు పరిష్కార దిశగా రెవిన్యూ సదస్సులు

- ప్రజల వద్దకే అధికారులు సేవలు సద్వినియోగం పరుచుకోవాలి
- ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు



**విశాఖ, పశ్చిమం, డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణమండపంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ 40,61 ,62 ,63. వార్డులో ఉన్న భూ సమస్యలపై ప్రజలు సత్వర పరిష్కారానికి ఈ సదస్సు దోహదపడుతుందని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని గత పాలకుల నియంత పాలన వలన భూ యజమానులు ఆందోళనకు గురయ్యారని భూ యజమానుల విలువైన ఆస్తులు కబ్జాకి తదితర సర్వేల పేర్లు చెప్పి గత ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేసిందని ప్రజల ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. ప్రజలందరూ భూ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రభుత్వ అధికారులే తమ వద్దకు వచ్చి తమ సమస్యలను తెలుసుకొని పరిష్కరించే మార్గమే ఈ రెవిన్యూ సదస్సులు అని ఆయన అన్నారు. పారిశ్రామిక ప్రాంతం ఎక్కువగా కొండవాలు ప్రాంతమే కావడం వల్ల ఇక్కడ భూకబ్జాలు చాలా తక్కువని స్థానికంగా ఉన్న సమస్యలే చాలా ఎక్కువ అని ఆయన తెలియజేశారు. అయినా రాష్ట్రవ్యాప్తంగా రైతులు భూములు ఎక్కువగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ వలన ఆందోళనకు చెందే వారికి ఉపశమనం కలిగించి ప్రక్రియలో ఇది ఎక్కువగా దోహదపడుతుందని ఆయన అన్నారు. రాజకీయాల పేరు చెప్పి విలువైన స్థలాలను కబ్జా చేసిన వారిని కటకటాల వైపు పంపేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. జన రంజక పాలన అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు 33 రోజులు కాల వ్యవధితో ఈ సదస్సును నిర్వహించమని ఆదేశాల మేరకు ప్రతి జిల్లా గ్రామ పరిధిలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ సదవకాశాన్ని భూ యజమానులు తప్పకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ సదస్సులో పాల్గొనలేని వారు డిసెంబర్ 13న జీవీఎంసీ 58 వ వార్డు సచివాలయం పరిధిలో కూడా నిర్వహించడం జరుగుతుందని మరియు మరో సదస్సు కూడా త్వరలో తేదీ ఖరారు చేసి తెలపడం జరుగుతుందని ఆయన అన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అంగ ప్రశాంతి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి సమస్యను తన సమస్యగా భుజాలు వేసుకొని ప్రజల్లోనే ఉంటున్న ఎమ్మెల్యే గణబాబు అని ఆమె కొనియాడారు. భూకబ్జాలకు గురైన ప్రతి భూ యజమాని ఏర్పాటు చేసిన సదస్సు ద్వారా సత్ఫలితాలు పొందాలని ఆమె కోరారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 63 వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని గత పాలకులు నియంత పాలన వల్ల ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని జీవీఎంసీ 63వ వార్డు కొండవల ప్రాంతం కావడం వల్ల రిటైనింగ్ వాల్స్ తదితర మౌలిక వసతులు అభివృద్ధికి ఆయన ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలుచేపడుతున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుల ద్వారా భూకబ్జాదారుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ములగాడ ఎమ్మార్వో భుజంగరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సత్వర పరిష్కారాలు జరుపుతున్నామని ఇప్పటివరకు ఒక పెండింగ్ ఫిర్యాదు లేకుండా ప్రతిదీ అధికారులు సమన్వయంతో పరిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు. జోనల్ కమిషనర్ రాము మాట్లాడుతూ జీవీఎంసీ కార్యకలాపాలలో ప్రతి ఒక్కరూ విశాఖ అభివృద్ధి దిశలో సహకరిస్తున్నారని నియోజకవర్గంలో ఎటువంటి జీవీఎంసీ సమస్య అయినా ఇతర రెవెన్యూ సమస్య అయినా ఈ సదస్సు ద్వారా మరింత సత్వర పరిష్కారాలు జరుగుతాయని ఆయన తెలిపారు. మల్కాపురం గ్రామ కంఠ పరిధిలో ఉన్న కళ్యాణ మండపం సమస్య మరియు హెచ్పీసీఎల్ కర్మాగారం నిర్మించక ముందు అక్కడ ఉన్న భూనిర్వాహతుల సమస్య ఫిర్యాదులోకి వచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ, రెవెన్యూ, తదితర అధికారులు. మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యతోనే యువతకు అపార ఉపాధి అవకాశాలు

- ఘనంగా ఈవెన్ గ్లోబ్ సెంటర్ ప్రారంభం
- విదేశాలలో ఉన్నత విద్యకు ఉచిత సదుపాయం.లిగంట్ల



**ద్వారకానగర్, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):**

ఉన్నత విద్యతో యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయము సలహా మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ద్వారకా నగర్ లోని రెండో లైన్లో ఈవెన్ గ్లోబ్ నూతన సెంటర్ ను శ్రీనుబాబు ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలపై ఆధారపడకుండా యువత సొంతంగా. ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడం అభినందనీయమన్నారు. ఈవెన్ గ్లోబ్ సెంటర్ కి ఇప్పటికే పేరు ప్రతిష్టలు ఉన్నాయని భవిష్యత్తులో ఇది మరింతగా సేవలందించాలని శ్రీను బాబు ఆకాంక్షించారు. ఈవెన్ గ్లోబ్ మేనేజింగ్ డైరెక్టర్ చిక్కాల యశ్వంత్ మాట్లాడుతూ తమ సంస్థకు ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ తో పాటు విదేశాల్లో కూడా పలు బ్రాంచ్ లు ఉన్నాయన్నారు. ప్రధానంగా అమెరికా యూకే, ఆస్ట్రేలియా,కెనడా, యూరప్ దేశాల్లో తమ సంస్థకు 11000 యూనివర్సిటీలతో (టైఅప్) భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. దీనివల్ల విదేశాల్లో విద్యనభ్య సించాలని భావించిన విద్యార్థులకు వారు కోరుకున్న కళాశాల లో ప్రవేశము, రుణం మంజూరు, వీసా ప్రాసెస్ లు అన్నీ ఉచితంగానే సేవలందిస్తామన్నారు. ఆయా దేశాల్లో కూడా తమకు బ్రాంచ్ లు ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మిస్టర్ ఇండియా విన్నర్ మోడల్. లియాన్. తులసి కార్తీక్ పలువురు యువత పాల్గొన్నారు.



## చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించిన తాండ్ర ప్రభాకర్

**ములకలపల్లి డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తాండ్ర ప్రభాకర్ గారు మాట్లాడుతూ పాలు గ్రామాల నుండి మన మండల కేంద్రంలో జరిగే చీఫ్ మినిస్టర్ కప్ గేమ్స్ కు విచ్చేసిన గ్రామ క్రీడాకారులకు అందరికీ అభినందనలు తెలుపుతూ క్రీడాకారులు అందరూ అన్నిట్లో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను. గ్రామ స్థాయిలో ఉండే క్రీడాకారులకు ఒక సువర్ణ అవకాశమని మీలో ఉన్న టాలెంట్ ను బయటికి తీసుకు రావడానికి ఈ యొక్క గేమ్స్ పెట్టినందుకు సిఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలిపారు..అలాగే ములకలపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర సీసీ రోడ్డు శంకుస్థాప న కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర ప్రభాకర్ గారు జిల్లా నాయకులు పేటెట్టి నరసింహారావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు,మండల నాయకులు మాజి సర్పంచ్ కారం సుధీర్, మాజీ సర్పంచ్ పతీలాల్,సురభి రాజేష్, పాలకుర్తి సుమిత్,మడకం చీరమప్ప, తదితరులు పాల్గొన్నారు......



## విశ్వ హిందూ మహా సంఘ్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా డా.యువి రత్నం నియామకం

**విజయవాడ, డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

విశ్వ హిందూ మహాసంఘ్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా విజయ వాడకు చెందిన డా.యువి రత్నంను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి స్వామి నియ మించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రత్నం అందుకున్నా రు.విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ పీఠాధిపతులు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జాతీయ కోఆర్డినేటర్ మహంత్ ముఖేష్ నాథ్, జాతీయ కోశాధికారి లక్ష్మి ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టారు. అందుకు సహ కరించిన ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి బ్రహ్మాజీ, చారిలకువిశ్వ హిందూ మహా సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుడా. యువి రత్నం ధన్యవాదాలు తెలిపారు.





సీ ఎమ్ కప్‌ను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం):-**

సీఎం కప్ 20 24 మండల స్థాయి పోటీలను మంగళవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రారంభించడం జరిగింది ఈరోజు, వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించడం జరిగింది ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది .. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో , పీడీ లు మరియు పి ఈ టి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే



**చంద్రుగొండ డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని పోకలగూడెంకు చెందిన రవి, ములకలపల్లికి చెందిన భూక్య మారు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వారిని పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరిద్దరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే కోరారు.


## సంఘం వెంకటపుల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చేయూత ట్రస్ట్



**కొత్తగూడెం , డిసెంబర్ 10(ప్రజాక్షేత్రం)**

బుర్గంపహాడ్ మండలం మొరంపల్లిబంజర్ చేయూత ట్రస్ట్ సభ్యులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ,సంఘం వెంకటాపుల్లయ్యకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేయూత ట్రస్ట్ ట్రెజరర్ మల్లారెడ్డి మాట్లాడుతూ వెంకటపుల్లయ్య సేవలను ప్రశంసించారు. వారు చేసే సేవ కార్యక్రమాలకు చేయూత ట్రస్ట్ అండగా ఉంటుంది అని తెలిపారు. అనంతరం వెంకటాపుల్లయ్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హెల్మెట్ అందించి, హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది అని వ్యాఖ్యనించారు. వెంకట పుల్లయ్యను ఆదర్శంగా తీసుకొని చేయూత ట్రస్ట్ వారు ప్లాస్టిక్ నివారణకై 1000 జ్యూట్ బ్యాగులు ఇవ్వటానికి నిర్ణయం తీసుకుంది ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ సభ్యులు (కేవీసార్), గాదె నర్సిరెడ్డి, అఖిలహోటల్ శ్రీనివాస్, పుట్టి రాజేష్, శనగ మల్లేష్,బత్తుల రాంకొండారెడ్డి,బీజ్జం వెంకట్రామిరెడ్డి, కిషన్, బాలు, తదితరులు పాల్గొని వెంకటాపుల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురిని పట్టుకున్న పోలీసులు



**దమ్మపేట డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం)**

మండలం పార్కలగండి గ్రామంలో మంగళవారం నిర్మానుష్య ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ఓ ముగ్గురిని పోలీసులు చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. మండలానికి చెందిన సాయి కృష్ణ, ఆనంద్, కిషోర్ అనే ముగ్గురు నిషేధిత గంజాయికి బానిసలుగా మారి డొంకరాయి గ్రామం నుంచి గంజాయి కొనుక్కొని వచ్చి సేవిస్తున్నట్టు పోలీ సులు గుర్తించారు. వారి వద్ద నుంచి 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి ఇలాగే కొనసాగితే (చాపకింద నీరులా ప్రవ హిస్తే )చాలా ప్రమాదం ఉంటుందని ప్రజలు కోరుతూ అలానే గంజాయి నిర్మూలన కొరకు సదస్సు నిర్వహించాలని గంజాయి వల్ల ఎంత తీవ్రత ఉందో తెలపాలని ప్రజల కోరుచున్నారు.



# ఇబ్రహీంపట్నంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**



మాదిగల ఆత్మీయ సమ్మేళనం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఎంఆర్పీఎస్ జెఏసి అధ్యక్షుడు బోసుపల్లి ప్రతాప్ మాదిగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్సీ వర్గీకరణ పోరాట జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% "3 దశాబ్దాల ఉద్యమం. 1994 ఉద్యమం ప్రారంభం అయిన తర్వాత ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ లేకుండా నోటిఫికేషన్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న మాలల వత్తిడి వల్ల వర్గీకరణ జరగకుండా అడ్డుకుంది. సుప్రీంకోర్టు తీర్పులో 6 మంది జడ్జిలు ఆర్టికల్ 15, 16 ప్రకారం అందరికీ సమాన ఉద్యోగాలు రావాలి. అందరూ వర్గీకరణ కోసం మరో పోరుకు సిద్ధం కావాలని" అన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ "నాయకుడిని కాపాడుకోవాలి, న్యాయని కాపాడుకోవాలి. ఇప్పుడు కాకపోతే మళ్లీ ఎప్పుడు వర్గీకరణ రాని పరిస్థితి ఏర్పడుతుంది. మేధావులు అందరూ మన జాతి కోసం పనిచేయాలి. భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ ఉద్యోగాలు సమానంగా రావాలి.

ఎస్సీ లో ఉన్న 59 కులాలు రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికంగా పంచుకోవాలని అన్నదమ్ముల ల రిజర్వేషన్ పంచుకొని ముందుకు సాగాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రు ప్రవీణ్ మాదిగ, మంద సురేష్ మాదిగ, పంది కృపేష్, బండిమీద కృష్ణ మాదిగ, మంకాల దాసు, బోడ కృష్ణ, దర్శన్, దోమల పల్లి అంజయ్య, శాగంటి అయోధ్య, కంబాలపల్లి భరత్ కుమార్, మంకు ఇందిర, ఎరప్పుల చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయం వద్ద ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదు

# అది కాంగ్రెస్ తల్లి విగ్రహం - మాజీ ఎమ్మెల్యే మెచ్చ

- మొన్న బతుకమ్మ చీరలు మాయం..
  నేడు తల్లి చేతిలో బతుకమ్మ మాయం
- తెలంగాణను మాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్
- తల్లిని మార్చిన ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు
- నిమిషానికి 10సార్లు కెసిఆర్ జపం చేస్తున్నారు రేవంత్ రెడ్డి
- కెసిఆర్ గారి ఆనవాళ్లను చేరిపేయాలనే
  దురుద్దేశంతోనే తెలంగాణ అస్తిత్వం మీద దాడి
- చేరిపేస్త చెరిగేది కాదు కెసిఆర్ గారు సృష్టించిన చరిత్ర
- అధికారంలోకి వచ్చిన వెంటనే కేటీఆర్ గారి మాట ప్రకారం
  సకల మర్యాదలతో కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని
  గాంధీభవన్‌కి పంపే విషయంలో ఎలాంటి సందేహం లేదు
- ఏం ఉద్ధరించారని విజయోత్సవాలు చేస్తున్నారు?
- రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది
- చరిత్ర తెలవని కాంగ్రెస్ పార్టీ వారు చేసిన మూరపు పనికి
  అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి
  విగ్రహానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ వారిని క్షమించమని కోరిన
- మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు



**అశ్వరావుపేట డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు గారి ఆదేశాల ప్రకారం నేడు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి చరిత్ర తెలవాని కాంగ్రెస్ పార్టీ వారు చేసిన మూర?పు పనికి(తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం) వారిని క్షమించమని కోరిన అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో నుంచి పుట్టుకొచ్చిన తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చే హక్కును ఈ కాంగ్రెస్ పార్టీ వారికి ఎవరిచ్చారనీ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి అంటే దేవతతో సమానం అని దేవతల రూపాలు మార్చడం ఏంటంటూ మండి పడ్డారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంద్ర గాంధీ పరువూ తీస్తున్నారనీ,అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి... ఏడాది పూర్తయినా ఒక్క హామీ కూడా సరిగ్గా నెరవేర్చుంది లేదన్నారు...ఏం మొహం పెట్టుకొని గ్రామాల్లో విజయోత్సవాలు చేస్తున్నారంటూ ...420 హామీలు అమలు చేశారని చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు..ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు రోడ్డున పడ్డారనీ....గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను సైతం ముందుకు తీసుకెళ్ళలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందినీ...చేతకాకపోతే రాజీనామా చేసి మా కెసిఆర్ గారికి అప్పజెప్పాలని...నెల రోజుల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పెడ్తారనీ...నిన్న హైదారాబాద్ లో ఆశ వర్కర్లు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా వేతనం పెంచమని అడిగితే తెలంగాణ ఆడబిడ్డలు అని చూడకుండా వారి వస్త్రాలు లాగుతూ ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరు రాష్ట్రానికే సిగ్గు చేటనీ... రజాకార్ల పాలనను తెస్తున్నారని.వేతనం పెంచడం చేతకాకపోతే మేము పెంచలేము అని చెప్పాలి కానీ తెలంగాణ ఆడబిడ్డల మిద అసభ్యంగా ప్రవర్తించడం ఎంటంటూ మండిపడ్డారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిమిషానికి 10సార్లు కెసిఆర్ గారి జపం చేస్తున్నారనీ.కెసిఆర్ గారి ఆనవాళ్లు చెరిపేయాలనే దురుద్దేశంతోనే తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తున్నారని. ముఖ్యమంత్రి అంటే రాష్ట్ర ప్రజల కోసం పని చెయ్యాలి కాని తమ్ముడు కోసమో,అల్లుడు కోసమో,బామ్మర్ది కోసమో,కుటుంబం కోసం కాదనీ..రేవంత్ రెడ్డి గారిని తిట్టినన్ని తిట్లు ఏ ముఖ్యమంత్రిని ప్రజలు తిట్టలేదనీ.గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నడూ రోడ్లు ఇలా అధ్వానంగా ఉండడం చూడలేదని అశ్వారావుపేట రింగు రోడ్డు వద్ద అర్ధరాత్రి లారి పడింది కాబట్టి ప్రణ నష్టం జరగలేదనీ..అదే పట్ట పగలు లారి పడి ఉంటే పరిస్థితి ఏంటని...లారి పడి రోజులు గడుస్తున్నా కనీసం కర్రలను రోడ్డు మీద నుంచి తొలగించలేని దిక్కుమాలిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందినీ..గతంలో(బిఆర్ఎస్ ప్రభుత్వంలో)వైద్య రంగాన్ని అద్భుతంగా మార్చుకుంటే నేడు ఈ ప్రజా పాలనలో(రాక్షస పాలనలో) ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే భయపడే స్థాయికి ఈ పాలకులు తెచ్చారనీ..వెళ్లినా మందులు లేవంటున్నారనీ.. పబ్లిసిటీ ఫుల్ పని నిల్ అనట్టు ఉంది ఈ పరిపాలన..ఏది ఏమైనా కెసిఆర్ గారు సృష్టించిన చరిత్ర చెరిపేస్తే చేరిగేది కాదని.రానున్న రోజుల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారేనని అధికారంలోకి వచ్చిన వెంటనే కేటీఆర్ గారు చెప్పిన మాట ప్రకారం సకల మర్యాదలతో కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని గాంధీ భవన్ కి పంపే విషయంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ప్రకాశ్ రావు,నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ,నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, అశ్వారావుపేట టౌన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ,మాజీ వైస్ ఎంపిపి ఫణీంద్ర,మాజీ సర్పంచ్ లు నారం రాజ్ శేఖర్,కలపాల్ దుర్గయ్య,జుజురపు శ్రీరామ్ మూర్తి,జాకబ్,తాళం సూరి,సత్యనారాయణ,పెరాయిగూడెం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బజారయ్య,అబ్దుల్ జిన్నా,కట్కూరి వెంకటేశ్వరరావు,ఆసిఫ్,కలకోటి సత్యనారాయణ, కృష్ణ, నియోజ కవర్గ %BRS% పార్టీ యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్,మండల యువ నాయకులు సోమాను రాజా రమేష్,గోవిందు,బుచ్చి బాబు, సెట్టిపల్లి రఘురాం,తగరం హరి,చిన్నబ్బాయి,దిలీప్,ఆవుల చిన్ని,ప్రవీణ్, నందికొల్ల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కమిషన్ రిపోర్టును త్వరగా పూర్తిచేయండి

# మాదిగ మరియు 57ఉప కులాలకు న్యాయం చేయండి...

- ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ కోసం
  తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన
  ఏక సభ్య విచారణ కమిషన్ చైర్మన్
  డా"జస్టిస్ శమీమ్ ఆఫ్తర్ సభ్యులకు...
- వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్
- ఎం ఎస్ పి జిల్లా కమిటీ పక్షాన వినతి..

**వికారాబాద్ డిసెంబర్ 10 (ప్రజాక్షేత్రం):**





వికారాబాద్ జిల్లారాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ 341/ 3 ప్రకారం ఎస్సీలో ఉన్న 59 కులాల 15% రిజర్వేషన్లు వున్న అవి కేవలం 1/2 కులాలు మాత్రమే విద్యా ఉద్యోగ ,ఆర్థిక ,రాజకీయ, సంక్షేమ పథకాలలో, లబ్ధి పొందుతూ ముందుకు పోతున్నారు... ఎస్సీల్లో ఉన్నటువంటి మాదిగ మరియు 57ఉప కులాలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతూన్నారు గత 30సం" రాలుగా అనేక కమిషన్లు ఎస్సీ వర్గీకరణ చేయాలని సూచించిన విషయం తెలుపుతూ ప్రభుత్వలు కాలయాపన చేస్తున్నాయి దయచేసి మాదిగ మరియు ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి వెంటనే కమిషన్ రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి ఎస్సి రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేపట్టాలని అట్లాగే తెలంగాణ రాష్ట్రంలో ఏస్సిలో జనాభాలో మాదిగలు 12 వున్నారని వారికి రిజర్వేషన్లలో ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని కమిషన్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది...వర్ధిల్లాలి గౌ" మందకృష్ణమాదిగ గారి నాయకత్వం. ఈ కార్య క్రమంలో ఎం ఎస్ పి - వికారాబాద్ జిల్లా అధ్యక్షు డు పి. ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ - వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు పి.నర్సింలు మాదిగ, జిల్లా కార్యదర్శి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జి.ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాండూర్ మండల అధ్యక్షుడు జి. జగదీష్ మాదిగ, నవపెట్ మండల ఇంచార్జిలు జి.రవి కుమార్ మాదిగ, కిష్టయ్య మాదిగ, సుధాకర్ మాదిగ,తదితరులుపాల్గొన్నారు..